


# మానధనంతో శౌర్యాగ్నిలో బలి అయిన బొబ్బిలి బెబ్బులి

*"అవని బుట్టిన చిగురుగొమ్మైన జేవ*
*అనుచు పెద్దన మునుచెప్పినట్టి విధము*
*బొబ్బిలి పురమ్మునకు సరిపోవు గాని*
*అతిశయోక్తి వేరొక్కటి నతుకపట్టు"*

*అని తిరుపతి వేంకటకవులు వర్ణించారు. పౌరుషానికి బలిఅయిపోయిన రాజ్యమది. కవి పండితులను ఆదరించిన సంస్థానమది. తనపేరు వింటేనే బెబ్బులిని మూతి నట్టు పరుల గుండెలు అవిసేట్టు చేసిన పోతుగడ్డ అది. అక్కడి శిథిలాలలో నిద్రిస్తే నేటికీ "పొడు, పొడు" అనే వీరాలాపాలు వినబడుతాయని జనం వాడుక.*

**బొబ్బిలి** చరిత్ర ప్రసిద్ధమైన పట్టణం. ఆబాలగోపాలం ఈ చరిత్రాత్మక నగరంగురించి ఎప్పుడో ఒకప్పుడు వినో, చదివో ఉంటారు. దీనిని గురించి ఎన్నో కట్టుకథలు నేటికీ ప్రజలు చెప్పుకుంటుంటారు. ఇప్పటికీ కొత్తగా ఇక్కడకు వచ్చినవారు ఓసారి పూర్వుల ఔన్నత్యాన్నీ, సంస్కృతి చరిత్రలనూ జ్ఞప్తికి తెచ్చే ఒకే ఒక ఆధారమైన యుద్ధస్తంభాన్ని దర్శించి వారి ఊహల కొక రూపు దిద్దుకొని తృప్తిపడతారు.

సుమారు 15 అడుగుల ఎత్తైన ఉన్న మెరకమీద ఈ స్తంభం 1891 వ సంవత్సరంలో రాజా శ్రీ వెంకట శ్వేతాచలపతి రంగారావు గారిచే స్థాపించబడింది. చుట్టూ విశాలమైన మైదానం, దాని ననుసరించి పొలాలు, తూర్పు వైపు అందాలు చిందే కుమార నందనవనం కమలపండువుగా కనిపిస్తాయి.

ఆ యుద్ధస్తంభంపై ఈ విధంగా వ్రాసి ఉంది:

"ఈ స్తంభము బొబ్బిలికోట యుండు స్థలమందు గురుతునకు గట్టించబడినది. ముష్యూర్ బుస్సీని సహాయము జేసికొని విజయనగరపు రాజాగారగు విజయరామరాజుగారిచేత 1757 వ సంవత్సరము జనవరినెలలో సదరు కోట ముట్టడింపబడినది. అప్పటి రాజాగారగు గోపాలకృష్ణ రంగారావుగారు ఎనిమిది గంటలు సేపు యుద్ధము జేసినపైని తమ కోటను కాపాడికొనుట యసాధ్యమనియు, మానము కన్న ప్రాణము విడుచుటయే ముఖ్యమనియు తలంచి, యంతఃపుర స్త్రీలను పిల్లలను చిచ్చు పెట్టి చంపించి, పిమ్మట యుద్ధములో తమ వీరభటులతో వీరస్వర్గము నొందిరి. తన ప్రభువునందు విశ్వాసముగల తాండ్ర పాపయ్య అను సర్దారుడు రాజాంనుండి వచ్చి మూడవ నాటి రాత్రి జాగరూకతగల పహారాలను దాటుచు డేరాలో జొచ్చి విజయరామరాజుగారిని పొడిచి చంపి పగ దీర్చుకొనియెను. ఇది 1891 సంవత్సరములో రాజా శ్రీ వేంకట శ్వేతాచలపతి రంగారావుగారివలన కట్టించబడినది."

ప్రస్తుతం ఈ పట్టణం శ్రీకాకుళం జిల్లాలో ఉంది. ఈ పట్టణంలో రెండు భాగాలను పాత బొబ్బిలి, కొత్త బొబ్బిలి అంటారు. ఈ రెండిటి నడుమ మైలు వైశాల్యంగల ప్రాంతంలో ప్రాచీనమైన కోటల శిథిలాలు కనిపిస్తాయి.

## బొబ్బిలిగా రూపొందిన బెబ్బులి


ఈ పట్టణాన్ని శ్రీకాకుళం నవాబు షేర్ మహమ్మద్‌ఖాన్ పేరుతో వెంకటగిరి సంస్థానాధిపతులలో 15 వ వారైన శ్రీ నిర్వణరాయప్ప (పెదరాయునింగారు) నిర్మించారు (ఉర్దూలో బెబ్బులికి షేర్ అంటారు). పెదరాయునింగారు పద్మనాయక వెలమ వీరులలో అగ్రగణ్యులు, మిక్కిలి పరాక్రమవంతులు. అంతేకాకుండా ప్రభుభక్తి పరాయణులు. వారి ప్రభుభక్తికి నిదర్శనంగా వారు తన ప్రభువైన నవాబు షేర్ మహమ్మద్‌ఖాన్ పేరున బెబ్బులి దుర్గము నిర్మించుట ఉదాహరణగా తీసుకోవచ్చు. అది ప్రజల నోట్లపడి క్రమంగా బొబ్బిలి అయింది.

పద్మనాయక వెలమలు మిక్కిలి శౌర్యం, పరాక్రమం గలవారుగా ప్రశస్తి గాంచారు. పౌరుషానికి వీరు నిర్వచన మనవచ్చును. వీరు తొలు దొలుతగా ప్రతాపరుద్రుని కాలంలో (16 వ శతాబ్దం) రెడ్డివారు, కమ్మవారు, క్షత్రియులతో పాటుగా రాజ్యరక్షణ విషయంలో మిక్కిలి శక్తిసమేతులై ఉండేవారని, మొగలాయి సేనలు ఓరుగల్లు ముట్టడించినప్పుడు వీరు చూపిన పరాక్రమం ఇతరులకు సాధ్యపడనిదనీ చారిత్రకమైన ఆధారాలున్నాయి.

పెదరాయునింగారు తాను సంపాదించిన సంస్థానాన్ని తన కుమారుడైన లింగపరాయునింగారికి యిచ్చివేసి తాను తిరిగి వెంకటగిరి చేరుకున్నారు.

## రంగారావు బిరుదు

అప్పట్లో గంజాంజిల్లాలో రంగవాక అనే కొండప్రదేశం ఒకటి ఉండేది. దట్టమైన వెదురుపొదలతో భయంకరంగా ఉంటూ ఉండేది. అది పితూరీదార్లకు, గజదొంగలకు ఆటపట్టు. ఆ దొంగలకు బుద్ధి చెప్పాలని శ్రీకాకుళం నవాబు ప్రయత్నించి విఫలుడైపోయాడు. చివరకు నవాబు కుమారుణ్ణి సైతం ఆ దొంగలు బంధించారు. అప్పుడు నవాబు కోరికమేరకు లింగపరాయునింగారు అమిత పరాక్రమము చూపి, నవాబు కుమారుణ్ణి రక్షించిన కారణంగా నవాబతనికి చక్రవర్తి అనుగ్రహంతో 'రంగారావు' అనే బిరుదు యిచ్చాడు. అంతేకాక ఒక రాత్రిలో ఎన్ని గ్రామాలకు మామిడితోరణాలు కట్టగలిగితే అన్ని గ్రామాలకు పేష్‌కష్ మినహాయిస్తానని వాగ్దానం చేశాడు. 12 గ్రామాలకు ఆయన కట్టినట్టు చెబుతారు. ఆ విధంగా సంక్రమించిన బొబ్బిలి సంస్థానానికి గోపాలకృష్ణ రంగారావు నాల్గవ రాజుగా వ్యవహరించిన కాలంలో ఈ బొబ్బిలి యుద్ధం జరిగింది. సరిగా ఇదేకాలంలో నిజామును పాలించినది నిజామలీఖాను. 'అసఫ్షాహి' వంశంలో రెండవవాడు. ఈతడే ఫ్రెంచి వీరుడైన 'బుస్సీ'కి కళింగ సర్కార్లు యిచ్చాడు. కళింగ సర్కార్ల పర్యటనలో రాజ



ఏకాంబరనాథ ఆలయగోపురం　　ఫోటో—ఎస్. వి. వి. రాఘవాచారి (మెడ్చెల్)

ఆమె ముఖకవళికలు మారుతున్నాయి. ఆమెకు తెలుసు, ఈ రవిబాబు తనకు తామగా ఈ మాటలు అనడంలేదని. లేకపోతే ఎప్పుడో తన సుందరవదనం, తన రూపురేఖలు రవిబాబు హస్తాలద్వారా పాషాణంలో ప్రతిఫలించి ప్రజ్వలించి ఉండేవి. సమాజపు సంకెళ్లలో బంధింపబడిన బంధితుడతడు.

ఆరోజు పూర్ణిమ. విశ్వం మాంచి హుషారుగా ఉన్నాడు. ప్రపంచమంతా వెన్నెల వ్యాపించి ఉంది. కమలాకాంత్ ఏదో సుందర కవితా రచనా నిమగ్నుడై, ఏవేవో ఊహాలోకాల్లో విహరిస్తున్నాడు.

రవిబాబు నెమ్మదిగా బాల్కనీలో పచార్లు చేస్తున్నాడు. నాలుగు మూలలా నిశ్శబ్దం ఆవరించింది. కేవలం శ్రీకాంత్ సితార్ మధుర తరంగాలు ఆ నీరవ నిశ్శబ్దతను భంగపరుస్తున్నాయి.

అనుకోకుండా కామిని పైకి వచ్చింది. కోపంతో ఏదో చెప్పాలని వచ్చినట్లున్నది ఆమె వదనం.

"రవిబాబూ! శ్రీకాంత్‌గారితో చెప్పండి, సితార్ వాయించవద్దని. నాకు నిద్రాభంగంగా ఉంది" అన్నదామె రవిబాబుతో.

రవిబాబు ఒకక్షణం ఊరుకొని అన్నాడు: "శ్రీకాంత్ మనం చెప్పినట్లు విని పాటించడానికి మన చేతిక్రింది మనిషా, కామినీ? అతని ఇష్ట ప్రకారం నడచుకోవడానికి అతనికి సంపూర్ణాధికారం ఉన్నది, తెలిసిందా?"

"అలాగా? అయితే నేనే స్వయంగా వెళ్లి చెబుతాను" అంటూ గబగబా అడుగులు వేసుకొంటూ శ్రీకాంత్ ఉన్న గదివైపు నడిచింది కామిని.

శ్రీకాంత్ తన వాద్యంలో సంపూర్ణంగా మునిగిపోయి ఉన్నాడు. అతని హస్తం సితార్ తంత్రులపై నాట్యమాడుతున్నది.

రవిబాబు కామినిని ఆపి 'ఓసి పిచ్చిదానా! ఆ సంగీత ప్రవాహాన్ని ఆపుచేయగలవా? వెళ్లకు, ఆగిపో!' అని అపుచేద్దామనుకొన్నాడు. కాని అతని స్వభావానుగుణంగా మెదలకుండా ఊరుకొన్నాడు.

కామిని, శ్రీకాంత్ వద్దకు వెళ్లింది. శ్రీకాంత్ సితార్ స్వరంలో ఉద్వేగం ఎక్కువైంది. కొంతసేపటికి సితార్ ధ్వని ఉద్ధృతంగా మారింది. తీగెలు గరగరమని చప్పుడు చేస్తూ తెగిపోయిన ధ్వని వినిపించింది రవిబాబుకు. తరువాత శ్రీకాంత్, కామినుల గలగలమని నవ్వే ధ్వని వినిపించింది. తర్వాత అంతా నిశ్శబ్దం.

రవిబాబు గట్టిగా కళ్లు మూసుకొన్నాడు. చంద్రుడు అతనికి మసకగా కనిపించాడు. పిచ్చివాడిమాదిరిగా మెట్లు ఎక్కుతూ తన గదిలో పోయి పడ్డాడు.

'శ్రీకాంత్ అన్నది అక్షరాలా యథార్థం. సౌందర్యాన్ని అనుభవించడంలోనే ఆనందంట. ఆరాధించడం పచ్చి మూర్ఖత్వంట' అనుకొన్నాడు రవిబాబు.

మామూలుగా తెల్లవారింది. రవిబాబు హాస్టల్ వదిలి ఇంటికెళ్లిపోయాడు, ఆవిధంగానైనా మనస్సుకు ప్రశాంతత లభిస్తుందేమోనని. కాని ఇంటివద్ద మరీ అశాంతి చెలరేగడంతో హాస్టల్‌కే తిరిగి వచ్చాడు వారం రోజుల తరువాత.

పూర్తిగా ప్రపంచమే మారిపోయినట్లుంది. శ్రీకాంత్ హాస్టల్‌లో లేడు. క్రింద అంతస్తులో కామిని అసలు లేనేలేదు. విశ్వం ఎక్కడికి వెళ్లాడో తెలియదు. కమలాకాంత్ మాత్రం ఒక్కడే ఉన్నాడు, ఎప్పటిమాదిరిగా, ఆకాశంవైపు దృష్టి సారించి, అర్థంలేని అడ్డదిడ్డపు కవితలు రచిస్తూ. అతని వదనాన్ని చూచి రవిబాబుకు కళ్లు చెమర్చినవి.

"రవిబాబూ! నువ్వు విన్నావా, ఈ సంగతి? శ్రీకాంత్ లేడూ! ఆ దరిద్రుడు ఏంచేశాడో తెలుసా? ఆ అమాయకపు కామిని జీవిత-కుసుమాన్ని సంపూర్ణంగా ఆఘ్రాణించి, విస్సారం చేసి, సర్వనాశనం చేశాడు. కామిని అన్న కీ విషయం తెలిపి, శ్రీకాంత్‌ను తుపాకితో కాల్చి చంపేశాడు ఎక్కడికో వెళ్తుంటే. విశ్వం భయపడి హాస్టల్ వదిలి వెళ్లిపోయాడు ఎక్కడికో" అని జరిగిన విషయం యావత్తూ వివరించాడు రవిబాబుకు, కమలాకాంత్.

"మరి కామిని ఏమయింది కమలా?" ఆతురతగా కమలాకాంత్ బాహువులను కుదిలించి వేస్తూ, వాడిపోయిన అధరాలతో అడిగాడు రవిబాబు.

"ఆమె జాడకూడ తెలియలేదు, రవీ! ఆమె అన్నమాత్రం పోలీసులు పట్టుకెళ్లి జైల్లో తోశారు."

"మరి నువ్వేం చేస్తున్నావ్?" పిచ్చిగా చూస్తూ ప్రశ్నించాడు రవిబాబు.

"తమాషా చూస్తున్నా, రవిబాబూ! నిజంగా తమాషాగా లేదూ?"

"ఛీ! సిగ్గులేకపోతేసరి. తమాషా చూస్తున్నాడట—తమాషా! హు! ఎంత పిరికి మనస్తత్వం నీది? నీచుడివి. ఇంత రభస జరిగినా నువ్వు ఇలా నిర్వికారంగా ఏమీ పట్టనట్లు ఉండగలిగావంటే నీవెంత పాషండుడివి కమలాకాంత్; ఛీ! నా ముందు లేచిపో—పోవేం?"

"ఏమిటి, రవీ! నువ్వుకూడ అలాగంటావేం? నేనూ ప్రాణం బలిచేయాలంటావు? ఇతర్ల విషయాల్లోపడి, కష్టాల్లో ఇరుక్కోవడం మూర్ఖత్వం, రవీ. అది నా తత్వానికి పూర్తిగా విరుద్ధం. వారికి బుద్ధిలేక కష్టాల్లోపడితే నాకేం సంబంధం? నువ్వేమన్నా, నా ఉద్దేశ్యాలు నావి. నీ భావాలూ, ఉద్దేశ్యాలూ నామీద రుద్దటానికి ప్రయత్నం చేయబోకు. నాకు జీవితపు వాస్తవికతనుండి దూరంగా పారిపోవడం చేతకాదు, రవీ! విశ్వం పారిపోయాడు. ఎందుకు? పిరికివాడు అతను. అంతే. హాస్టలంతా ఖాళీగా పడి ఉంది. ప్రతి గదిలోనూ నీరవ నిశ్శబ్దత, ప్రశాంతత నిండి ఉన్నాయి. నేనేమో, నా కళ ఏమో! నా కళా సహకారంతో ఈ దుర్ఘటనకు ఒక కవితా రూపం ఇచ్చాను. అత్యాచారాలు చేసే వారికి, వారు చేసే ఘోరకృత్యాలు, వారి కళ్లకు కట్టేటట్లు చూపించి, వాళ్లని వాళ్లు తెలుసుకొనేటట్లు చేస్తాను. రండి, రవిబాబూ. కూర్చోండి. నా కవిత వినిపిస్తా."

కాని రవిబాబు కవిత వినలేదు. కనీసం కమలాకాంత్‌తో ఒక మాట కూడా మాట్లాడలేదు. కామిని జీవితం ఎలా పరిణమించిందో కదా! రవిబాబు ఆమెను గురించే ఆలోచనలతో వెళ్లిపోయాడు, ఆమె అన్వేషణలోనే. అప్పటినుండి ఇప్పటివరకు ఆమె అన్వేషణలోనే నిమగ్నుడయ్యాడు. ఏదో అర్థంకాని అనుబంధం,

(తరువాయి 50 వ పేజీలో)



మధురోహ
చిత్రం—టి. సుందరరావు (ఘూడ్సుగూడా)

# అన్వేషణ

( 41 వ పేజీ తరువాయి)

అవినాభావ సంబంధం.

ఏండు ఇరవై సంవత్సరాలు గడిచిపోయినాయి ఆమె అన్వేషణలోనే. పున్నమి చంద్రుడు తన చల్లని వెన్నెల ప్రసరింప జేశాడు. చీకటి వ్యాపించింది. వసంతం వచ్చింది. ఎన్నో గ్రీష్మాలు వచ్చి వెళ్లినవి. కాని అతని ధ్యాస దేనిమీదాలేదు. రేయింబవళ్ళు కామినీ ప్రతిమకు రూపం కల్పిస్తూ ఉన్నాడు రవిబాబు.

మూర్తి తయారవుతున్నది. అసలు ఈ ఇరవై సంవత్సరాలూ రవిబాబు జీవించి ఉన్నాడంటే, ఈ విగ్రహమే కారణం. ఆమె తన కంటికి ఎప్పుడైనా కనుపిస్తుందనే ఆశతోనే.

కామిని రూపురేఖలను ఎంతో శ్రమించి, అమితమైన ప్రేమవాత్సల్యాలతో ఈ శిల్పం రూపంలో సురక్షితంగా బంధించివేశాడు, రవిబాబు.

ఆ మూర్తిని చూచుకోవడానికైనా కామిని తప్పక వచ్చి తీరుతుంది అనుకొన్నాడు.

కాని రాలేదు కామిని. ఆమె రాకకోసం రవిబాబు ప్రతిక్షణాన్నీ లెక్కపెడుతూ క్షణ మొక యుగంగా గడుపుతున్నాడు.

కాని, ఫలితం నిరాశే.

తిరిగి మళ్లీ ఈ యువతి వచ్చింది అనుకోకుండా. పూర్తిగా కామిని మాదిరిగానే ఉన్నది. ఆమె రాకతో మానిపోబోతున్న గాయాలు తిరిగి రేగినవి. ఆరిపోతున్న జ్వాలలు ద్విగుణీకృతమయినవి.

ఆ యువతి వెళ్లిపోగానే గత జీవితపు తలపుల మైకంనుంచి తేరుకొని, దీర్ఘంగా నిశ్వాసం విడిచి, కొంతసేపు ఇటూ అటూ పచార్లు చేశాడు. 'కనీసం ఆ యువతి పేరైనా అడిగి తెలుసుకోలేదే!' ఆమె ఎవరి తాలూకో కూడా తెలుసుకోలే దుతను. ఎక్కడినుంచి వచ్చిం దీమె? ఈ ప్రతిమను కొనాలని ఎందుకంతగా తహతహ, ఉత్సుకత కనబరుస్తున్నది? ఆమె మళ్లా వస్తుందో, రాదో!' అనుకొంటూ ఆమెను గురించే ఎంతోసేపు ఆలోచిస్తూ గడిపాడు, రవి.

మర్నాడు అదేవేళకు ఆ యువతి మళ్లీ వచ్చింది.

"మీరు ఈ మూర్తిని నాకు తప్పకుండా ఇచ్చేయాలి; ప్రాధేయపడుతున్నాను. ఎంత ధరయినా సరే" అన్నది రవిబాబు మద్దేశిస్తూ.

"ఇన్ని విగ్రహాలూ, ఇన్ని శిల్పాలూ ఉన్నవి కదా? దాన్నే ఇవ్వమన్నా ఎందుకు పదే పదే కోరుతున్నావు, అమ్మాయ్?" రవిబాబు అడిగాడు సూటిగా.

"నాకు కళ అంటే ప్రత్యేకమైన అభిమానంమాత్రం ఏమీలేదు. కాని, ఈ ప్రతిమ యెడ నాకొక రకమైన ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉన్నాయి" అన్న దామె వేదనాభరితమైన కంఠంతో.

రవిబాబు ఆ యువతిపైపు రెప్పవాల్చకుండా చూస్తూ, "ఏ విధమైన గౌరవభావం, అమ్మాయ్" అన్నాడు.

ఆమె నయనపుటంచుల్లో వెచ్చటి కన్నీరు తళతళ మెరిసింది. ఆమె చెక్కిళ్ళు చిక్కటి కన్నీటితో ఆర్ద్రమయినవి. జీరబోయిన గొంతుకతో, కన్నీరు చెక్కిళ్ళ జారుతుండగా, "ఈ ప్రతిమ గౌరవనీయురాలైన నా మాతృమూర్తిది. ఆ అనుబంధమే మిమ్మల్ని ఈ ప్రతిమను అమ్మమని పదే పదే ప్రాధేయపడేటట్లు చేస్తున్నది" అన్న దామె.

రవిబాబు అదిరిపోయాడు. అతని నవనాడులూ క్షణకాలం స్తంభించి కొలుకొన్నాయి. దీర్ఘంగా ఊపిరి పీల్చి, "అయితే ఆ మూర్తిని తీసుకు వెళ్ళు, అమ్మాయ్!" అన్నాడు శాంతస్వరంతో.

ఆ యువతి ఒక్కసారి ఆమూర్తిని కావిలించుకొన్నది. తరువాత దానిని తీసికొని ప్రపంచంలోని ధనసంపదంతా లభ్యమైనట్లుగా అవధుల్లేని ఆనందంతో వెళ్లబోయింది.

"మీ మాతృమూర్తికి నా వందనాలు చెప్పమ్మా" అన్నాడు రవిబాబు.

"ఆమె ఇప్పుడు ఈ లోకంలో లేదు. నన్ను విడిచి శాశ్వతంగా దూరమైపోయిందండీ" అన్నది డగ్గుత్తికతో ఆ యువతి.

గాలి వేగానికి కిటికీ రెక్కలు టపటపా కొట్టుకొన్నాయి. బయట తోటలోని పూలవాసన గదిలోకి వ్యాపించింది. రవిబాబుకు ఆమె వెళ్లిపోవడం కూడ తెలియదు. ఆ ప్రతిమను అంతకు ముందుంచిన స్థలంలా రవిబాబు హృదయం కూడా ఖాళీగా ఉన్నది.

మళ్లీ ఆ యువతి మరుసటిరోజు వచ్చింది. రవిబాబు కుర్చీలో కిటికీనుండి తోటలోకి చూస్తూ కూర్చొని ఉన్నాడు. ఆ యువతి మెల్లిగా అడుగులు వేస్తూ అతని వెనకాల నిలుచున్నది.

సహజ మృదుస్వరంతో, కృతజ్ఞతాభావంతో, "క్షమించండి! మీ పేరేమిటో గాని, నిన్న మీకు ఆ శిల్పం మూల్యం ఇవ్వడమే మరిచాను. కనీసం కృతజ్ఞతలు గూడ చెప్పకుండా వెళ్లిపోయాను" అన్న దామె.

కాని జవాబు శూన్యం.

ఏమీ జవాబు రాకపోవడంతో వెళ్లి రవిబాబు చెయ్యి ముట్టుకొన్నది. మరుక్షణం, అతని ముఖం చూచి ఆమె నిలువునా స్తంభించిపోయింది. వెనక్కు రెండడుగులు వేసి, వెంటనే పిచ్చిదానిమాదిరిగా భయంతో అక్కడినుండి పరుగెత్తడం మొదలుపెట్టింది. ఎంత విచిత్రం... పాషాణం మూల్యం మనిషి జీవితం.

రవిబాబు ప్రాణవాయువులు కామినిని అన్వేషిస్తూ, అనంతవాయువుల్లో కలిసి వెళ్లిపోయినవి.